గృహవైద్యం

ఆయుర్వేద వైద్యుడు

కళ్ల కలక

కళ్ల కలకసగా కంటి తెల్లభాగ ఎర్రబారి, పోటు పెట్టుట, ఇది అన్నివయస్సులలోను వచ్చును. తరుచు నేపలికాలములో వచ్చును. ఈవ్యాధి సాధారణముగా కంటిలో దుమ్ము వగైరాలు కొట్టుకొనుటవలన కలుగును.

లక్షణము:— తెల్లగ్రుడ్లు ఎర్రబడుట, కన్ను యిరుకున బడినట్లుండుట, కంటిలో యిసుక బడినట్లు. మెరమెరలాడుట, కన్ను నీరుకారుట, క్రమేణ ఈ బాధలు జాస్తి అగును. కన్ను వెల్తురును చూడనిస్తాడు. కన్ను పుసులుకూడ గట్టును. కన్నుపోటుకూడ యుండును. దీనితోపాటు లేదిమ్ముగా యుండును. (యిటులనే రెండవకంటికికూడా సంభవించును.) రెప్పలు వాచును. తెల్లబారు లేచునప్పటికి పైరెప్పక్రింద రెప్ప రెండును అంటుకుపోవును.

చికిత్స:— ఈవ్యాధికి అనేకమంది అనేక విధముల చికిత్సలు చేయుదురు. కొందరు పటికపాలుపోయుదురు. కొందరు ఉత్తరేణి ఆకు నలిపి గుడ్డలో పెట్టి పసరు కంటిలోపడు నట్లు పిండుదురు. మరికొందరు బ్రహ్మదండి (పిచ్చికసువు కొమ్మను విరుచగానవచ్చిన సొనను కంటిలో వేయుదురు. కాని మరి కొందరు కరక్కాయ కషాయముగాని అదే కంటిలో వేయుదురు.

కంటికిగాలి తగులనీయకూడదు. గాలిలో తిరుగకపోయినప్పటికి కంటికి పచ్చనిగుడ్డ అడ్డముపేయవలెను.

పోటుతగ్గుటకుగాను కంటిచుట్టు కాపడము పెట్టవలయును. వేడినీటిలో గుడ్డముంచి కాపడము చేయవలెను.

కన్ను అంటుకొన్నప్పుడు పెచ్చుపెచ్చని నీటితో తడిపి దూదితో పుసులువగైరాలు లేకుండా శుభ్రముచేసిన కంటిరెప్పలువిడును.

ప్రతిదినము మూడుపూటల పడపోసిన నీటిలో పరిశుభ్రమైనటువంటి ఉప్పువేసి కళ పెళలాడునట్లుగా కాచి చల్లారినతరువాత ఆనీటిని పెట్టి కళ్లు కడుగవలయును. తిప్ప సత్తువంటామృదుతోకలిపి కలిపి కండ్లకు, కాటుక పెట్టినట్లుగా పెట్టవలయును.

సకాలములో చికిత్స చేయనియెడల ఉపద్రవములు హెచ్చగును.

ఉపద్రవములు:— ఇవి యే దీర్ఘవ్యాధి అగుట. కంటికి పొరవేయుట. దుర్మాంసములు పెరుగుట వగైరాలు.



లీలా దేశాయి

'తమన్నా' అనే హిందీ ఫిలింలో లీలాదేశాయి. ఈవారం సాగర్‌లో.

కథకుణ్ణి వుపయోగించటం ఎలా?

[శ్రీ కొడవటిగంటి కుటుంబరావు]

సినిమాచిత్రానికి కథ ఎంత ముఖ్యమో ఇప్పుడిప్పుడు చాలామంది ప్రొడ్యూసర్లు గుర్తిస్తున్నారు. ఒకప్పుడు వారు తాము ఖర్చుచేసే డబ్బును కొంతభాగం కథకూ, కొంతభాగం, స్టూడియోకూ, కొంత రాఫిలికూ, కొంత నటీనటులకూ ఖర్చుచేస్తున్నామని అంచనావేశారు. ఇంతడబ్బునూ, ఇంత రాఫిలుముకూ, ఇంతెత్తార్లకూ ఖర్చు చేస్తున్నది కథమీద నేమోనని ప్రొడ్యూసర్లకిప్పుడిప్పుడు సందేహం కలుగుతున్నది.

అయినప్పటికీ, ఈవిషయం కనుక్కున్నంత మాత్రంచేత ప్రొడ్యూసరుసమస్య తీరలేదు. నిజానికి ఉండే కథకులేమో దేశంలో ఉన్నారు. వాళ్లు తమకు అందుబాటులో లేరనే భయంకూడా ప్రొడ్యూసర్లకి లేదు. తమ పేరు తెలరీమాది కెక్కడంలదుకై తేనేం, సినిమా పరిశ్రమకు తమచేత నయిన సహాయం చేద్దామని అయితేనేం, ఇట్లానయినా తమ తెలివి తేటలతో నాలుగుడబ్బులు సంపాదింతామని అయితేనేం కథకులు ప్రొడ్యూసర్లకు సహాయం చెయ్యటానికి సిద్ధంగానే ఉన్నారు. వాళ్లను ఫలానివిధంగా ఉపయోగించుకోవాలనే సంగతి ప్రొడ్యూసర్లకు తెలియదు. ఈ తెలియకపోవటం చాలా పెద్ద ప్రొడ్యూసర్లకే ఉండటంవల్ల మన సినిమాపరిశ్రమ ఎంత ఉన్నతస్థానంలో ఉన్నదీ ఊహించవచ్చు.

శిల్పం నిర్దుష్టంగా వుండాలి

అసలే కథకు ఆయువుపట్టేమిటి? కేవలసంఘటనలు కావు. వాటితో వ్యక్తులకు గల సంబంధం; వాటిద్వారా వ్యక్తులలో కలిగేపరిణామం; అవి జరగటానికి వ్యక్తులు చేసే ఆలోచనలూ, చేతలూనూ; ఆచేతలకూ ఆలోచనలకూ వెనక ఉండే మనస్తత్వాలూ, ప్రేరేపణా, పాత్రలమనస్తత్వాలకూ, ఆశయాలకూ, ఆలోచనలకూ, చేతలకూ, వాటి ద్వారా ఎర్పడే సంఘటనలకూ ఆసంఘటనల ద్వారా తిరిగి పాత్రలలో కలిగే పరిణామాలకూ గల సంబంధాన్ని శాస్త్రీయంగానూ, కళాయుతంగానూ చిత్రించటమే కథకుడి శిల్పం. ఆ శిల్పం నిర్దుష్టంగా ఉంటేనే కాని, పరితేరుగాని ప్రేక్షకుడికిగాని కథ రక్తికట్టదు. ఆ పరితే, ప్రేక్షకుడూ విమర్శకుడు కాకపోవచ్చు. అయినప్పటికీ శిల్పం నిర్దుష్టంగా ఉండాలి.

మన చిత్రాల్లో కథ చెడిపోతున్నది కథకుల అసమర్థతవల్లగాని, ప్రేక్షకుల అజ్ఞానంవల్లగాని అయితే ఇంతయిబ్బంది లేకపోను. కాని చిక్కువస్తున్నది ప్రొడ్యూసరు అజ్ఞానంవల్ల. కథకుడివల్ల తనకు కావలసిందేమిటో ప్రొడ్యూసరుకు తెలీదు; అది ఎట్లా రాబట్టుకోవాలో తెలియటానికి మరి అవకాశమే లేదు.

ఇది ఉపయోగించుకొనే తెలివికాదు

మనవంటి మిత్రులపోరుపడలేక ప్రొడ్యూసరు ఒకకథలు రాసేవాణ్ణి తెస్తాడనే అనుకుందాం. ఆప్రొడ్యూసరుకూ, కథకుడికీ ఈవిధంగా సంభాషణ జరుగుతుంది:

ప్రొడ్యూసరు: "అయ్యా, ఈ సారి మేము తియ్యబోయ్యే చిత్రానికి మీరు కథ కాస్త చూసిపెట్టాలి."

కథకుడు: "దాని కేముండీ? మీ థీమ్ ఏమిటి?"

ప్రొడ్యూసరు: "అదే కుదరటంలేదు. మీరో మంచి థీమ్ మాకిస్తే మిగిలిన చిన్న చిన్న వివరాలు తెలా ఒకచెయ్యి వేసుకుని మేమే రాసుకుంటాం."

కథకుడు: "దయచేసి మీరే ఒక థీమ్ నాకిస్తే నేనే అచిన్న చిన్న వివరాలన్నీ నిర్ణయిస్తాను!"

అంతటితో ప్రొడ్యూసరుకూ, కథకుడికీ బెడుస్తుంది. మనవంటి స్నేహితులమాటలు విన్నందువల్ల మంచిశాస్త్రి అయిందనుకుంటాడు మనమిత్రుడైన ప్రొడ్యూసరు. అయితే తప్పు మనమిత్రుడిదే. ఆయన ఇంకా పాతకాలపు పంథాలోనే ఉన్నాడు. సంఘటనలే కథకు ముఖ్యమైన అనీ, ఫిలింకు కావలిసిన సంఘటన లేవో ప్రొడ్యూసరయిన తనకే తెలుసు అనీ ఆయన అభిప్రాయం. వెనకటి కాలపు ఫిలిముల్లో ఘాటైనసంఘటనలు—కొంపలు తగలబడటం, ఇట్లుకూలటం, దొంగతనం తమ కోరుకున్న హిరణ్యాక్షవరాలు సంస్కరించుకోవటమో, ఉపసంహరించుకోవటమో చేసేస్థితిలో ఉండాలి గాని, వాటి సంఖ్య పెంచేస్థితిలోమాత్రం ఉండరాదు ఇది కథకుణ్ణి ఉపయోగించుకునే తెలివికాదు.

ప్రయత్నం

సమర్థుడైన ప్రొడ్యూసరు తనకు విశ్వాసంలేని కథకుణ్ణి ఏరుకోడు. (ఏ కథకుడిలోనూ విశ్వాసంలేని ప్రొడ్యూసరు నిజంగా బతుకున్నవాడే అయితే చిత్రాలే తియ్యడు!) తనకు విశ్వాసం ఉన్న కథకుణ్ణి ఎన్నుకున్న ప్రొడ్యూసరు ముందుగానే తనకు కావలిసిన అంశాలన్నీ కథకుడికి చెప్పకుని అవన్నీ కథలోకి వచ్చేదీ లేనిదీ కథాసంగ్రహం రాసుకున్నప్పుడే సరిదూసుకుంటాడు. ఇక చేతకాని ప్రొడ్యూసరు కథకుడికి తనకు కావలిసిందంతా చెప్పకోలేక కథకుడు పనిచేస్తున్నంతసేపూ కథకుడివెంటేఉండి ప్రతిస్వల్ప విషయంలోనూ అడ్డంఉంటూ కథాశిల్పానికి చిన్నచిన్న వివరాలకూ ఉండే సంబంధం గుర్తించకుండా ఆ వివరాలలో మార్పులు సూచిస్తూ తను కథకుడి కిచ్చే డబ్బు గిట్టుబాటు కాకుండా చేసుకుని కథకుడివల్ల తను ఖ్యాతి పొందలేకపోగా, తనమూలంగా కథకుడి కేమన్నా కాస్త పేరుంటే అదికాస్తా పాడుచెయ్యటానికి శాయశక్తులా ప్రయత్నిస్తాడు.

ఆశే ప్రతిభలేని ప్రొడ్యూసరుకూడా కథకుణ్ణి ఉపయోగించుకోవటం చక్కగా తెలుసుకున్నట్టయితే ఓమందిరి కథకుణ్ణి పట్టుకుని అయినప్పటికీ కొంతమూరం పాకగలడు. గాని, ఉపయోగించుకోలేనివాడు పెద్ద కథకుణ్ణి పట్టుకునికూడా ఏమీ సాధించలేడు.

ఇకరివిమర్శకుల మాస్తకగా "మంచి కథకుణ్ణి పట్టుకుంటే మీరు బాగుపడిపోతారు," అని ఏప్రొడ్యూసరుకూ సలహాఇవ్వను. పోరు. ఇదే మన ప్రొడ్యూసర్లకు నేను చెప్పే హితం.

రేమిలాండ్

సెసిల్ బి. డిమిల్లీగారు 'Reap the wild wind' అనే చిత్రంలో రేమిలాండ్ న్యూగ్లోబ్‌లో.

ఎందుకీచాతకాని ప్రచారం

'ఆనంద'

'కళ ప్రచారం' అన్నాడు శ్రీ హరీంద్రనాథ చట్టోపాధ్యాయి. కళప్రచారం అవునా, కాదా అన్నవిషయమై అభిప్రాయాలు రెండువిధాలుగా వుండవచ్చు.

'ప్రచారంకూడా ఒకకళే' అని నేనంటాను. దీన్నిగురించి మరొక అభిప్రాయంలేదని నమ్ముతున్నాను. ప్రచారంపల్ల ప్రయోజనం సిద్ధించాలంటే కళగా దానిని సాధించాలి. అట్లాకాకపోతే ప్రచారంవల్ల ప్రయోజనం శూన్యం. అసమర్థులూ, అపరిణతబుద్ధులూ, అనుభవజ్ఞాన రహితులైనవారి చేతుల్లోబడి ప్రచారం ఒక్కొక్కప్పుడు విపరీతఫలితాలను ఇవ్వటంకూడా కద్దు.

ప్రచారంవల్ల పూర్తిఫలితం పొందవలెనంటే ఎవరికోసమైతే ఈప్రచారంవుద్దేశించబడ్డదో వారి మనస్తత్వం చక్కగా గ్రహించాలి. సమయాన్నీ, సందర్భాన్నీ పాటించాలి. బుద్ధిసూక్ష్మతతోనూ, వాదనైపుణ్యంతోనూ సహేతుకంగా, యుక్తియుక్తంగా, ప్రచారకోద్దేశమును శ్రోతల మనసులకెక్కించాలి.

మనస్తత్వశాస్త్రజ్ఞులు ప్రచార నిర్వహణాన్ని ఒకకళగానూ, ఒకశాస్త్రంగానూ అభివృద్ధిచేశారు. ప్రచారాన్నిగురించి అనేకమైన గ్రంథాలురాశారు. ప్రచారనిర్వహణనిమిత్తం ప్రతిప్రభుత్వంకూడా ప్రత్యేకం ఒకశాఖను ఏర్పాటుచేస్తుంది. ప్రచారాన్నిగూడా ప్రత్యేకం ఒక అమాత్యుడుంటాడు.

ప్రస్తుతం జరిగే ప్రపంచమహాసంగ్రామంలో మిత్రరాజ్యాలూ శత్రురాజ్యాలుకూడా ఆయుధశక్తిమీద ఎంత ఆధారపడివున్నవో ప్రచారంమీదకూడా అంత ఆధారపడివుంటున్నవి. ఆయుధశక్తికంటె ప్రచారంయొక్క ప్రభావం అధికమని గుర్తించిన ప్రవీణులున్నారు. అయితే, దేహానికి తగిలే ఆయుధంకంటే, మనసునుతాకే ఈప్రచారకాయుధాన్ని బహుసూక్ష్మంగానూ, గొప్పమెలకువతోనూ, చాకచక్యంతో ప్రయోగించటం తెలిసివుండాలి. ఈప్రయోగరహస్యం ఎవరికథికంగా తెలిస్తే వారికి జయం కరతలామలకం.

ఆల్‌ఇండియా రేడియోవారు యుద్ధప్రచారంకోసం అవలంబించే పద్ధతులు కొన్ని చూస్తే నవ్వొస్తుంది. లేదా, విచారం వేస్తుంది. ప్రచారం అంటే చిన్నపిల్లల ఆటగా పరిగణించటంవల్లనూ, ఎవరు బట్టికే వారు ప్రచారంచెయ్యగల సమర్థులని భావించటంవల్లనూ, ఏవిధంగా చెప్పినా ప్రజలకు నచ్చుతుందనే నుడ్డినమ్మకం ఏర్పడిపోవటం చేతనూ, కలుగుతున్నదీ తంటా అంతా.

ప్రతిరోజూ సాయంత్రం 6-15 నుంచి 6-30 వరకు 15 నిమిషాలసేపు మద్రాసు రేడియోవారు సుప్రసిద్ధులైన ఔత్తరాహిక విద్వాంసులు గ్రామోఫోను రికార్డులు వినిపిస్తూవుండేవారు. ఈ పద్ధతి కొత్తగా ప్రవేశపెట్టినప్పుడు రేడియో అధికారుల ఉచితజ్ఞతకు నేను సంతోషించా. రికార్డుల ఎన్నికలో అభిరుచులు భేదించినప్పటికీ, మొత్తంమీద ఈ పద్ధతి వొకటి అమలులో పెట్టినందుకు రేడియోశ్రోతలు చాలామంది హర్షించారు.



11 సమస్య

నల్లబలం

తెల్లబలం

ఎత్తు తెల్లబలానిది, రెండు ఎత్తులలో నల్లబలాన్ని కట్టించాలి.

9 వ సమస్య

దీనికి కీలకం తెల్లగుర్రం గు 4 కు చేయడం అని శ్రీ కె. గంగయ్య (బెజవాడ) దుగ్గిరాల నరసింహం (సర్వేందనుంట) గార్లు సూచించారు. అదే సరియైనది. తరువాత

నల్లబలం	తెల్లబలం రెండోయెత్తు
గు—రా6	గుశ2 +
గు—శ4	గుగు5 +
బ—రా4	గు—శ6 +
ఏ—శ6 లేక మ5	ఏ—రా5 +
లేక శ—శ8	
శ—రా4	ఏ × శ +
శ—శ6	మ × శ +
ఏ—శ7	మ—మ3 +
మరేదైనా	గు—మ2 +

ఈమధ్య నొకరోజున ఒకప్రఖ్యాత గాయకుడి పేరు ప్రకటించబడివున్నందున, 6-15 కు చెవులు నిక్కపొడుచుకొని, మహా శ్రద్ధతో ఆపాట వింటానికి కూచున్నా, ప్రకటించబడిన గాయకుడి పాటలంలేవు. వాటికి బదులేవో అవవాసరుకు అరవపాటలు కొన్నీ, వాటికీడైన తుక్కురకపు హిందీపాటలు కొన్నీ కర్ణకఠోరంగా వినిపించాయి.

ఈపాటలనే భరించలేకుండావుంటే, వీటినే మేలనిపించింది రికార్డులూ రికార్డుమధ్య వెలగబెట్టిన వ్యాఖ్యాన పరంపర. రామాయణంలో పిడకల వేటలాగా, బొమ్మలాటలాటలో బంగారక్క కేతిగాడివలె మధ్య మధ్య ఈగడబిడ ఎందుకో మొదట నాకర్థం కాలేదు. వ్యాఖ్యానం యావత్తూ అరవంలోనేనవటంచేత.

మరుసటిదినం మరోగాయకుడి రికార్డులు ప్రకటించబడినై. ఆగాయకుడి రికార్డు ఒక్కటిమాత్రం నామకః వినిపించారు. ఆ తర్వాత ఈవ్యాఖ్యాతలు తెలపడ్డారు, మళ్లీ అంతా అరవమే. ఈపాటి ఈవిషయం ఏమిటో గమనిద్దామని శ్రద్ధగా ఆలకించా, సబబులేదు, సందర్భంలేదు ఉపజ్ఞలేదు, ఔచిత్యంలేదు. పేరు ప్రకటించిన గాయకుణ్ణి ఒక్కరికార్డుతోనే తుదముట్టించి ఎక్కడ వెతికి పట్టుకొచ్చారోగాని, చెత్తాఖానా రికార్డులు కొన్ని అక్కడక్కడ వినిపించి, పొద్దుగడంతా జకిలి ప్రసంగంతో వ్యర్థం చేశారు.

రెండు రోజులూకనేళ భారభాటు జరిగిందేమో అని మూడోరోజుకూడా అదేపని పెట్టుకొని శ్రద్ధగావిన్నా. ఆరోజూ అదే కథ. ప్రకటించిన రికార్డులు ఎత్తివేశారు. ఏవో చిట్కారికార్డులు కొన్ని వినిపించారు. ఎక్కువభాగం అరవసంభాషణలతో కాలం గడిపారు.

ఇంతకూ ఈసంభాషణలపరమార్థం ఏమిటయ్యాఅంటే హిట్లరునూ, గొబెల్సునూ, తదితర నాజీ చిల్లర దేవతలనందరినీ అపహసించడం, గేలిచేయడం, వాళ్లపైవదుమ్మెత్తిపోయడం. ఇందులో ఒక ఉదాత్తతఅనేది లేదు. ఒకసందర్భశుద్ధిలేదు. ఒకతర్కం లేదు. కనీసం హాస్యరసమన్నా లేదు. నోటికి వచ్చినట్లల్లా ఏవో కొన్ని అవాకులు చవాకులు దొర్లించడం తప్ప మరొకటిలేదు!

ఎందుకీ దిక్కుమాలిన ప్రచారం? ఎందుకీ వృథాకంఠశోష? ఎవరు సంతోషించను? అసమర్థమను ఈ ప్రచారంవల్ల ప్రచారకులు పరిహాసపాత్రు లవటంకంటే కించిత్తయినా వుపకారంలేదు. అలాంటప్పుడు ఆ పాడుగంటా కమ్మటి సంగీతాన్ని కాస్తా ఇలా తగలబెయ్యటానికి కారణమేమీ కనిపించదు.

ఇకవరకు రెండుపూటలూ అరవం, తెలుగు రెండుభాషల్లో కూడా ఢిల్లీనుంచి దైనికవార్తలు 211 మీటర్లమీదనే రిలే చేస్తుండేవారు. సాయంత్రం వేళల మద్రాసుపార్కుల్లోనూ, పబ్లికు రేడియోల ద్వారాను, అనేకమంది శ్రోతలు తెలుగువారు తెలుగులోను, అరవవారు అరవంలోనూ వార్తలు వినేవాళ్లు కొంతకాలంగా అరవవార్తలు మాత్రం వుంచి తెలుగువార్తలు ఆ మీటరులో సాంతంగా తీసేశారు. 'తెలుగుశ్రోతలకు అన్యాయం జరిగింది' అని ఆందోళనచేస్తే, "ఎప్పుడూ తలవేపగాయిగా ఒకే వార్తలూ, యుద్ధప్రచారమేనా? కులాసాగా కొంత సంగీతమో, నాటకమో ఇలాంటివేదైనా ఏర్పాటు చెయ్యరాదా?" అని అనేకమంది శ్రోతలు అంటున్నారనీ, అందుచేత తెలుగు వార్తలకు 211 మీటర్లనుంచి తప్పించి, ఆ విధంగా మిగిలిన సమయంలో గ్రామోఫోను రికార్డులుగానీ, మరేదైనా సంగీతకార్యక్రమంగానీ ఏర్పాటు చేయదలుచుకున్నాను"ని రేడియో అధికారులు సమాధానం చెప్పినట్టు నాన్నేహితులొకరివలనవిన్నాను.

పదేపదే ప్రచారంచే వార్తలదైనా త్యాగంకంటే, సంగీతం వినిపించదలచిన రేడియోవారు రిప్పుడు సాయంత్రంవేళ చక్కటి సంగీతకార్యక్రమాన్ని కాస్తా తగలపేసి, దిక్కుమాలిన, నిరుపయోగమైన, అసంబద్ధమైన, ఈ ప్రచారాన్ని శ్రోతలమీదవేసి ఎందుకు రుద్దుతున్నారో అర్థంకావటంలేదు.

నిక్ సాల్

డాక్టర్లు ఎందుకు పుచ్చుకోమంటారు

స్త్రీ పురుషులకు ఆరోగ్యంగాను, బలంగాను వుంచుతుంది. ఇది బలహీనత, నపుంసకత్వములను పోగొట్టి సంసార సౌఖ్యము నొసంగును. ఎంతమాత్రము హానిచేయదు. అన్ని ఋతువులలోను సేవించవచ్చును. యితర సామాన్య బలవర్ధక ఔషధాలకు వలె జీర్ణకోశాన్ని పాడుచేయదు. సాధారణంగా మూడువారాలలో అద్భుత గుణాల నిచ్చును. మీరేమాండంకి. పెద్దసైజు రు. 8/- చిన్నసైజు రు. 3/4/- పురుషుల మందు వెండి పూత, స్త్రీలమందు బంగారుపూత పూయబడినది. సోల్ ఏజెంట్లు:

NASH & ELLIS,
(3) Prospect Chambers annexe
Fort, Bombay.

మదనకామేశ్వర లేహ్యం

మేహము, నిరసి, కృశత్వము, శుక్ల పడుట, అనపత్యత్వము హరించి మిక్కిలి స్థైర్యాన్ని, బలమును, ధాతుపుష్టిని కలిగించును. 2 డబ్బాలు రు. 20 తులముల డబ్బి రు. 1/8. వి. పి. రు. 0-9-0. వ్యాధులలోను ఉచితము.

పి. శి. ఏ. అండ్ కంపెని, ఆయుర్వేదసమాజం, పెరిదేపి, (గోదావరిజిల్లా)

జమున

మూలికామృతం

పుండ్లు, కొతలు, కాల్పులు, గజ్జి, కర్పాస్, వల్లి, మూలవ్యాధి, నొప్పులు, వాపులు, రక్తగడ్డలు, యిన్ని అని అనకనేల సమస్తచర్మవ్యాధులను మాన్పుటయందు దీనికిమించినది లేదు యేలేదని హిందూదేశమందంతటను ఖ్యాతి గాంచినది. జమున అన్నిచోట్ల దొరుకును. పెద్ద డబ్బి 12 అణా చిన్న డబ్బి 2½ అణా

శ్రీ కెమికల్ వర్క్స్, గుంతకల్.

మెన్సోల్ గవర్నమెంటు రిజిస్టర్డు. ఋతుస్రావం కారణంవల్ల నిలిచిపోయిన్నా, 6 గం॥ లలోనరిచేస్తుంది. ఖరీదురు 2/8. వి. పి. 11 అ. ఇంజక్షనులో క్రాయదము. బదేశములకు వి. పి. ఏ. అంగీకరింపబడును.
Dr. U. N. CHAKRAVORTY, (A. P. I)
126/2, Hazra Rd., Kalighat.
స్టాకిస్టులు:—అప్పా అండ్ కో, యిన్ప్లసిడ్, మద్రాసు. హరి అండ్ సన్సు, 93 బైనాలబారు, మద్రాసు.

మెన్సోలా బహిష్టు, ఎంతకాలంకుంటైనా, కారణంచేత నిలిచిపోయిన దానికి ప్రశస్తమైన మందు. రూ. 3/-

సిఫిలినో యెటువంటి సవామేహవ్యాధినైనా త్వరలో శాశ్వతంగా మాన్పును. రక్త శుద్ధిచేయును. రూ. 2/10/- వి. పి. రు 0-12-0.

విగరాల్ కోల్పోయిన జీవశక్తిని, చేజారిన, నపుంసకశక్తిని మతిమరుపును హృదయదౌర్బల్యాన్ని పోగొట్టును. ఇంద్రియస్థానాన్ని పోగొట్టి, కొత్తశక్తిని పట్టించి సంపూర్ణశక్తిని అనుభవించుట కావశ్యకమైన బలాన్ని చేకూర్చును. రూ. 2-12-0.

కక్‌స్ట్రిలో ప్రశస్తమైన సంతాననిరోధిని. శాశ్వతముగా నిలుపుటకు రూ. 4-0-0. తాత్కాలికం. రూ. 2-0-0, వి. పి. అణాలు 12.

HIMALAYAN RESEARCH LABORATORY,
SIRAJGANJE, :: BENGAL.

సంతాన నిరోధం 'దంపతి-సఖ' శాశ్వతనిరోధానికి రు 4/4. తాత్కాలికం రు 1/8.

ఋతు స్రావం, సుఖప్రసవం—'చంద్రి-రేదని' యెంతకాలం నుంచైనా, ఏ కారణంవల్లనైనా నిలిచిపోయిన ఋతుస్రావాన్ని 24 గంటలలో చేకూర్చుతుంది రు. 2/12, చికిత్సకూడా చేయబడును. వి. పి. అ. 12 అధికం.

సత్త్వ 'మదన బలాన రమ్యన్' కోల్పోయిన బలము, జ్ఞాపకశక్తిని, తిరిగి చేకూర్చి గుప్త శక్తిని పట్టించును. రు. 2/8, వి. పి. అ. 12 అధికం.

Kaviraj. M. KAVYATIRTHA (A. P.)
70, Cornwallis St., Calcutta.
స్టాకిస్టులు: మిల్టన్ అండ్ మిల్లర్ 1/157 బ్రాడ్వే, మద్రాస్.

FREE
Start independent and paying business of your own with little capital, valuable literature free. 9 (2-79)
Monthly Suraj No. 8, Lahore.



జపాను కొక ఫిరంగిగుండు

ఇది చివిధంగాలుగల యుద్ధం. తుపాకులూ, టాంకులూ, విమానాలూ, నౌకలూ దేశరక్షణకు ప్రత్యక్ష సాధనాలు. విశ్వాసమూ, దీక్షా, పౌరుషా అంతగా ప్రత్యక్ష సాధనాలు కానప్పటికీ, వీటిప్రాముఖ్య మేమాత్రమూ తక్కువకాదు.

భారతరక్షణకుగాను సైనికశాఖ కెంత వస్తుసామగ్రి అయినా కావాలి. ట్రక్కులూ, రేడియోలూ, గుడ్డా, బొగ్గూ, ఉక్కూ, రంగులూ, చివరకు సబ్బూ, టూత్ పేస్టూ వారి కవసరం. మనం రోజూ బజారులో కొనే వస్తువులే వారికీ కావాలి. వస్తువులు కొనటంలో మనం మనదేశరక్షణశాఖకు అడ్డం తగలరాదు. అన్నివస్తువులూ కావాలనుకొని అత్యవసరమైనగెలుపులేకుండా చేసుకొనేరంటే, మనం కొన్నివస్తువులు లేకుండానే జరుపుకుందాం.

ఇదే సర్వవ్యాపక యుద్ధమంటే! దీనితత్వం మనశత్రువు లెంతబాగా గ్రహించారో మనమంత గ్రహించలేకుండా ఉన్నాం. మనం వారిని సమగ్రప్రయత్నంతో ప్రతిఘటించుతున్నామనిజపానీయులకు తెలియనివ్వండి. మనప్రయత్నంలోటీ, డబ్బుతోటీ జపానీయుల హృదయకుహరాలలోకి ఫిరంగిగుండ్లు పేల్చగలుగుతాము.

డిఫెన్స్ సేవింగ్స్ సర్టిఫికేట్‌లు
...లేక డిఫెన్స్ లోన్స్
తప్ప మరేమైనా కొనేముందు — కొంచెం యోచించండి

సర్టిఫికేట్లు మీ సమీపంలో ఉన్న పోస్టాఫీసులో దొరుకును. రూ. 10-మీద పదిసంవత్సరాలలో రూ. 3/9 లు లాభము.

C. P. U. 27 TG.